నుచ్చుపొద దర్గాకు దారపనేని మిత్ర బృందం బూరి విరాళం

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని నుచ్చుపొద గ్రామంలోని దర్గాకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని మిత్రబృందం 2,71000, (రెండు లక్షల డెభై ఒక వెయ్యి) రూపాయలను విరాళంగా ఇచ్చారు. తిరగలదిన్నే గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ మల్లెబోయిన బాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని నుచ్చు పొద దర్గా కమిటీ సభ్యులు ఫిషర్ మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, కౌలూరి హనీఫ్‌లకు అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విరివిగా విరాళాలు సేకరించి అందజేస్తున్న దారపనేని చంద్రశేఖర్‌కు దర్గా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, తూర్పు కోడిగుడ్లపాడు ఎంపీటీసీ బొట్ల నాగార్జున, బొట్ల కోటేశ్వరరావు, బొట్ల నాగేశ్వరరావు, విరాళాలు అందజేసిన వారిలో ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

టీడీపీ గెలుపునకు కష్టపడాలి : ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : రాబోయే రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరంజనేయ స్వామి అన్నారు. స్థానిక మండల కేంద్రమైన పొన్నలూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బూత్ కన్వీనర్‌ల అవగాహనా కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్యతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సెక్టార్ ఇంచార్జి, బూత్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి, క్లస్టర్ ఇంచార్జి లకు ఓటర్ లిస్ట్ లపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, సీనియర్ నాయకులు మండవ ప్రసాద్, కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకట నారాయణరెడ్డి తోపాటు అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశపు తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా బుధ వారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అమ రావతిలోని జగ్జీవన్‌రావు విగ్రహా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు, ఓటమి ఎరుగని రాజకీయ నాయకుడిగా, భారతదేశపు న్యాయశాఖ మంత్రిగా, మచ్చలేని దేశ ఉప ప్రధానిగా భారతదేశంలో దళితులకు బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో చట్టాలను అమలు చేయడంలో ఎంతో కృషి చేశారని దారపనేని కొనియాడారు. కార్యక్రమంలో నుచ్చుపొద ఫిషర్ మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నేడు వరికూటి కోటమ్మ సంస్మరణ సభ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని కారు మంచి గ్రామంలో వైయస్సార్ పార్టీ కొండేపి ఇంచార్జ్ వకూటి అశోక్ బాబు తల్లి కోటమ్మ సంస్మరణ సభ గురువారం జరుగుతుందని బుధవారం అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమానికి వైయస్సార్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

'భారత్ బచావో బీజేపీ హటావో'
రాజకీయ ప్రచార యాత్రను జయప్రదం చేయండి
సిపిఐ, సిపిఎం నేతల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 14వ తేదీ నుండి కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే దేశవ్యాపిత ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం నేతలు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలతో దేశం వెనక్కి నడుస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల కాలంలో పెద్ద నోట్ల రద్దు నుండి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం వరకు దేశాన్ని విధ్వంసకర స్థితులలోకి నెట్టివేస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలలో భారత్ సిగ్గుపడేలా దళితులపై, మైనార్టీలపై దాడులు హత్యాకాండలు నిర్వహిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా అదానికి లక్షల కోట్లు కుమ్మరిస్తున్నా రన్నారు. దేశ వ్యవస్థలోని 45% సంపద కొద్ది మంది చేతుల్లోనే ఉందన్నారు. కేవలం రూ.6 వేల బోఫోర్స్ కుంభకోణానికి కాంగ్రెస్ పార్టీ అతలాకుతలమైతే లక్షల కోట్లు అదానికి అప్పగించిన ప్రధాని మోడీ ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనం దాల్చడం దుర్మార్గమన్నారు. ప్రధాని వ్యవహరిస్తున్న తీరు దేశ ప్రజలను నిస్రేస్టులను చేస్తుందన్నారు. బిజెపి, మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీన అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేసి ప్రచార యాత్రను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంత దుర్భాగ్యస్థితి నెలకొందన్నారు

25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రంలోని బిజెపిని మెడలు వంచుతానని ప్రగల్భాలు పలికినపలికిన జగన్ నేడు 37 మంది రాజ్యసభలో, పార్లమెంటులో ఎంపీలు ఉన్న బిజెపి ముందు సాష్టాంగ పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్న ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. రాయలసీమ కు సంబంధించి నష్టం వాటిల్ల ఎగువ భద్ర ప్రాజెక్టును జాతీయ హోదా కల్పించి కేంద్రంలోని బిజెపి రూ.5, 500 కోట్లు నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి కనీసం నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. వీటితోపాటు ప్రతిపక్షంలోని టిడిపి, జనసేన పార్టీలు కూడా బిజెపితో కలిసి నడిచేందుకు ఉవ్విలూ రుతున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి, దేశానికి ద్రోహం చేస్తున్న బిజెపి, నరేంద్ర మోడీ లను వచ్చే ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా రాజకీయ కర్తవ్యంతో సిపిఐ, సిపిఎంలు నిర్వహిస్తున్న రాజకీయ ప్రచార యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి హనిఫ్ మాట్లాడుతూ 8 సంవత్సరాల బిజెపి పాలనలో దేశం పెద్ద ఎత్తున నష్టపోయిందన్నారు. దేశంలోని సంపదనంత కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తున్నారన్నారు. అదాని, అంబానీ ఆస్తులు గణనీయంగా పెరిగాయన్నారు.

దేశ సంపదను కొల్లగొడుతున్న దొంగలకు బిజెపి అండగా నిలుస్తూ, వారిని కాపాడటమే లక్ష్యంగా పెట్టుకు ఒదన్నారు. బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. శ్రీరాముని శోభాయాత్రలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ మతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన కనీస నిధులు కూడా ఇవ్వకుండా తీరని ద్రోహం చేస్తుం దన్నారు. అమరావతి శంకుస్థాపన చేసి నేడు రాష్ట్రానికి రాజధాని ఏమిటో చెప్పకుండా రాష్ట్ర ప్రజల మనోభావాలతో దోబూచులాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరానికి నిధులు ఇవ్వడం లేదన్నారు, కడప ఉక్కు ఊసే లేదన్నారు, విశాఖ ఉక్కుఫ్యాక్టరీని అమ్మకానికి సిద్ధం చేశారన్నారు. రైల్వే జోన్ ఊ సే లేదన్నారు. టిడిపి, జనసేనలు కూడా వైసిపి బాటలోనే బిజెపి మద్దతు కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు అన్నారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30 వరకు జరిగే రాజకీయ ప్రచార యాత్ర ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిద్దా రాఘవరావు నివాసానికి విచ్చేసిన నందేంద్ర మహా స్వామి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శ్రీ హరిహర క్షేత్రం 17వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖ శారదా పీఠం ఉత్తరాది కారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర మహా స్వామి బుధవారం ఉదయం ఒంగోలులోని మాజీమంత్రి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు మహా స్వామి వారికి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారు శిద్దా రాఘవరావు నివాసంలోని పూజా మందిరంలో విశేష పూజలు నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులను ఆశీర్వదించారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి తిరుమలలోని శ్రీవారిని బుధవారం దర్శించు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖశాంతులతో జీవించాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు.

పేదల మనిషి బాబూ జగజ్జీవన్‌రామ్

- ఘనంగా బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి
- నివాళులర్పించిన పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రభుత్వ అధికారులు

నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

పూలమాలలు వేస్తున్న దార్ల శ్రీనివాసరావు తదితరులు

నివాళులర్పిస్తున్న ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : భారత మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రావు 116వ జయంతిని బుధవారం జిల్లా వ్యాపితంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు, ప్రజాసంఘాల నాయకులు బాబూ జగజ్జీవన్‌రావు విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా బాబూ జగజ్జీవన్ రావు ఉపప్రధానిగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

సీపీఐ ఆధ్వర్యంలో : సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్‌రావు 116వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక కోలాస్ హోటల్ వద్దనున్న బాబూ జగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, నాయకులు కల్లూరి లక్ష్మయ్య, కృష్ణ,సిద్దయ్య, సుందరం, మాల్యాద్రి, మిడసల మల్లికార్జున, సంతవేలూరి కోటేశ్వరరావు, ఇజ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో : జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబూ జగజ్జీవన్‌రావు చిత్రపటానికి జిల్లాఎస్పీ మల్లికగర్గ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన దేశానికి చేసిన సేవలను ఎస్పీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఎస్‌పి(క్రైం) ఎస్‌వి శ్రీధరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డిఎస్‌బి డిఎస్‌పి వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి సిఐ దేవప్రభాకర్, ఆర్‌ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో.. తెలుగుదేశంపార్టీ ఒంగోలు నియోజకవర్గం కార్యాల యంలో బాబూ జగజ్జీవన్‌రావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు బాబూ జగజ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్‌రావు దేశానికి, పేదలకు, కార్మికులకు, దళితులకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు చుండి శ్యాం, గొల్లపూడి బాబూరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషన్, కసుకుర్తి ఘుగ్గయ్యరాజు, టి.అనంతమ్మ, టి.రమాదేవి, పసుపు లేటి సునీత, కొక్కిలిగడ్డ లక్ష్మీ, ఆళ్ల వెంకటరత్నం, బండారు మదన్ పాల్గొన్నారు.

ఆలిండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో..ఆలిండియా ఎస్సీ,ఎస్టీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు దార్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కోలాస్ హోటల్ వద్దనున్న జగజ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైనం మధు బాబు, ఊదరగుడి మధుబాబు, పాలేటి కృష్ణబాబు, గోగుల చెన్నయ్య, తాటిపర్తి రాజారావు, శ్రీను పాల్గొన్నారు.

అందరికీ స్ఫూర్తి జగ్జీవన్ రామ్

రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర బ్యూరో- ఒంగోలు : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం జగ్జీవన్‌రావు 116వ జయంతి సందర్భంగా ఒంగోలు అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్ లోనూ, అంబేద్కర్ భవన్ రోడ్డులో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి, అంబేద్కర్ భవన్ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సురేష్‌తో పాటు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎం.ఎల్.ఏ బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాధ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అంబేద్కర్ భవన్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్. జజ్జీవన్ రామ్ వంటి మహనీయుల స్ఫూర్తితో ఎస్సీ, ఎస్.టి.ల సంక్షేమం, అభివృద్ధికే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని వివరించారు. దళిత క్రైస్తవులను ఎస్.సిలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిదని, ఈ మేరకు పార్లమెంట్లో చర్చ జరిగేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తెలిపేలా వైసి.పి, ఎం.పి.లు మాట్లాడతారని ఆయన చెప్పారు. ఎస్.సి, ఎస్.టి.ల సమస్యలను చిత్తశు ద్ధితో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. చర్మకారులకు పెన్షన్ కోసం సర్టిఫికెట్ల జారీలో తహశీల్దార్లు, ఇతర అధికారులు ఇబ్బంది. పెట్టకుండా అర్హులకు వ్యాయం జరిగేలా కలెక్టర్ చూడాలని ఆయన సూచించారు. జగ్జీవన్ భవన్, దళిత సంఘాలు ఏకాభిప్రాయంతో కోరుతున్న ఒంగోలులో అంబేద్కర్-జగ్జీవన్ రామ్ పేరుతో ఆడిటోరియం నిర్మించేలా జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకోవాలని సురేష్ అన్నాడు. దళితుల సాధికారత, సామాజిక న్యాయం కోసం ప్రజా సంఘాలు ముందుకు రావడం అభినందనీయమని మంత్రి అన్నారు. బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకుని ఎస్.సి, ఎస్.టిలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. జగ్జీవన్ రామ్ 1978లో ఒంగోలు వచ్చినప్పుడు తాను 14 ఏళ్ల వయస్సులో ఆయనను కలిశానని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. జగ్జీవన్రామ్ ఎంతో గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బ్రహ్మయ్య, పి.ఆనంద్, చప్పిడి వెంగళరావు, సృజన్, పాలడుగు రమేష్, బొంతా ఏసుదాసు, కె. ఆంజనేయులు, కత్తి కళ్యాణ్, చంద్రబోస్, జిల్లా ఎస్.పి., ఎస్.టి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు రమణమ్మ, తదితరులు ప్రసంగించారు. ఈ జయంతి కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, రాష్ట్ర ట్రైలర్ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్పర్సన్ షేక్ సుభానీ, ఉడా చైర్పర్సన్ శింగరాజు మీనాకుమారి, మాజీ ఎం.ఎల్.ఏ. పి. ఆదెన్న, ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. డైరెక్టర్ రమాదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.ఆర్.డి.ఏ. పి.డి. బాబూరావు, మెప్మా పి.డి. రవి కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా మైనార్టీ సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ అధికారి జి. అర్చన, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీ హరిహర శాంతి కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. విశాఖ శారదా పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురువు శంకరా చార్య స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి, శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మనందేంద్ర సరస్వతి స్వామీ అనుజ్ఞతో ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభం అయిన 17 వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ముగిశాయి. బుధవారం ఉదయం సర్వ దేవతా మూర్తులకు విశేష అభిషేకాలు, గణపతి పూజ, వీక్ష్వసేన ఆరాధన, మహా మూల మంత్రం, మండపాఆరాధన,ప్రధాన కలశ పూజలు విశాఖ శారదా పీఠం వేద పండితులు ఒడ్డుపల్లి దత్తాత్రేయ శర్మ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులను, శిద్దా సుధీర్ కుమార్ దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సాయిబాబా దంపతులు, డా.సుబ్రహ్మణ్యం దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి అమ్మవారి ఆశిస్సులు అందుకున్నారు.

కలశ పూజ నిర్వహించిన శిద్దా రాఘవరావు దంపతులు :

గత రెండు రోజులుగా జరుగుతున్న నిత్య హోమాలు, మూల మంత్ర హోమం, కళాన్యాస హెూమాలతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర మహా స్వామి శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పార్వతి సమేత నగరేశ్వర స్వామి ఆలయంలో శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, డా.సుబ్రహ్మణ్యం దంపతులు ,శిద్దా సాయి బాబు దంపతులచే కలశ ప్రదక్షిణ నిర్వహించి వేద పండితుల మంత్రోస్త్రారణ ,మంగళ వాయిద్యాల నడుమ మహా పూర్ణాహుతి కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తదుపరి శ్రీ హరిహర క్షేత్రం 17వ వార్షి కోత్సవంలో భాగంగా కీలక అంశంగా భావించే మహా సంప్రోక్షణ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర స్వామి,ఆస్థాన వేద పండితులచే మహా కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మాజీమంత్రి, ఒంగోలు ఎమ్.ఎల్.ఏ బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు. బుధవారం శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన వార్షికోత్సవ వేడుకలలో బాలినేని శ్రీనివాసరెడ్డి శ్రీమతి శాచిదేవి దంపతులు పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర స్వామి బాలినేని దంపతులను ఆశీర్వదించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు బాలినేని దంపతులను ఆత్మీయ సన్మానం నిర్వహించి ఆలయ తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి తిరుపతి రావు, కటారి శంకర్,బైరెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు. రాత్రి జరిగిన శ్రీ హరిహర శాంతి కల్యాణం కన్నుల పండువగా జరిగింది శిద్దా రాఘవరావు దంపతులు హరిహర శాంతి కల్యాణ కార్యక్రమంలో స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలు, మంగళ సూత్రాలు అందచేసారు.కమనీయంగా జరిగిన హరిహర శాంతి కల్యాణం చూడటానికి చీమకుర్తి, ఒంగోలు, ప్రాంతలకు చెందిన భక్తులు, వాసవి మహిళలు,పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు ఎమ్. శివరామ్, ఉదయ్ మారం వెంకరెడ్డి, చలువాది భదరి నారాయణ, నూనె హేమంత్, గ్రంధి శ్రీ హరి, మణికంఠ, గోల్డెన్ గ్రానైట్ ఏ గిరి, ఉప్పుటూరి కృష్ణ, చలువాది బదరి నారాయణ, మారం వెంకారెడ్డి, తూము వెంకట్రావ్, ఇంద్రసేనారెడ్డి, బోమ్మిశెట్టి కిరణ్ గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

8న ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 8వ తేదీన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజేఎఫ్) ఆధ్వర్యంలో కురిచేడు మండలం ఆవులమంద గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్వీ బ్రహ్మంలు కోరారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నతి పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం జరగనుంది. గుండె, ఎముకలు, కీళ్ళు, నరములు, గ్యాస్ట్రబుల్, ఉ దరకోశ వ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, మూత్రకోశ వ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులు, సాధారణ వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. ఇసీజీ, షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా చేసి ముందులు ఇవ్వనున్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వైద్య నిపుణులు డా. ఎం. సంహిత, కంటి వైద్య నిపుణులు డా. జి. విజయ లక్ష్మీ, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డా. సుజని, ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డా.పోకూరి ఉదయ్ కుమార్, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు డా.రామాంజనేయులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించనున్నారు. చఈ క్యాంపులో చూపించిన వారికి ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలలో నెల రోజుల పాటు ఓపీ ఉచితంగా చూడబడు తోంది, నిర్ణీత పరీక్షలపై 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : మార్కాపురం
O.S.NO: 221/2021

గోళ్ళ వెంకట లక్ష్మమ్మ - వాది
వర్సెస్
దేవకి బాల గురవమ్మ మరియు ఒకరు - ప్రతివాదులు

నోటీసు

రెండవ ప్రతివాది : దేవకి వెంకట నాగరాజు, తండ్రి రంగయ్య డోర్ నెం:3-24, వ్యాపారము, తిప్పాయ పాలెం(గ్రామము,) మార్కాపురం మండలం.

పై నెంబరు దావాలో మీకు గౌరవనీయులైన కోర్టువారు నోటీసు అర్డరు వేయగా వాది పలుమార్లు మీకు నోటీసులు పంపగా వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకముగా తిప్పి పంపడముతో ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు అర్డరు చేసి ఉన్నారు. కావున ఈ నోటీసును చూసి మీరు స్వయముగా కానీ, మీ న్యాయవాది ద్వారా కాని లేనిచో ఏజెంటు ద్వారా కాని పైన తెలిపిన ఘనమైన కోర్టువారి యెదుట **తేది: 27-04-2023 ఉదయము 10.00గంటలకు** హాజరుకాగలరు. అట్లు కాని యెడల దావా మీ పరోక్ష మందు తీర్మానము చేయుదరని ఖండితముగా తెలియజేయడమైనది.

హియరింగు తేది : 27-04-2023

యు. రవీంద్రనాథ్ అడ్వకేట్ & Ex. Addl.pp
క్రాస్‌రోడ్స్ రెస్టారెంట్ ఎదురు,
హర్ష మెడికల్ షాపు పైన,
తర్లపాడు రోడ్డు, మార్కాపురం - 523316
సెల్ : 9989285859

వైసీపీ నేత గుమ్మా నాసరయ్య మృతి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని ఇండ్లచెరువు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గుమ్మా నాసరయ్య (58) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె కలరు. తాల్లూరు మండలం వైసీపీ ఇన్‌చార్జీ మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురలీ, కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్.గఫార్, దర్శి నగర పంచాయతీ కౌన్సిలర్ వీసీరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాసరయ్య మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నేడు డీహెచ్‌పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలకు వ్యతిరేకంగా ఈ నెల 6వతేది గురువారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలోరౌండ్ టేబుల్ సమావేశం డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూర్ణ కంటి తిరుమలయ్య, పందిటి మోహన్ ఇన్సాఫ్ నాయకుడు ఎస్ డి సర్దార్ ఒక ప్రకటనలో ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా డి హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు హాజరవుతున్నట్లు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లాలోని దళిత, బహుజన, బీసీ, గిరిజన, మైనార్టీ, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కారుణ్య నియామకాల జీఓను విడుదల చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల జీవో విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2000 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం వరకు చాలామంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు సర్వీసులో పనిచేస్తూ ఆరోగ్య సమస్యల వల్ల మరణించారన్నారు. ఒక్క కరోనా సమయంలోనే 20 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు మరణించారన్నారు. ఆ సమయంలో వారి కుటుంబ సభ్యులు రూ.20 లక్షల పైనే కొంతమంది ఉపాధ్యాయులకు ఖర్చు చేశారన్నారు. కానీ నేటికీ వారి కుటుంబ సభ్యులకు ఆ తెచ్చిన డబ్బులు తీర్చలేక కూలి పనులకు సైతం వెళుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కలెక్టర్ పూల్ నందు కారుణ్య నియామకాలు చేపట్టేలా జీవో విడుదల చేయాలని కోరారు.

చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : వేసవికాలంలో వేసవికాలంలో ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకుని ఇండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఇండ్ల ఫౌండేషన్ చైర్మన్ ఇండ్ల వెంకట రవి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పట్టణంలోని దోర్నాల బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కేపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి నిత్యం పట్టణానికి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, అటువంటి వారందరికీ ఉచితంగా నీటిని సరఫరా చేయడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురలీక ృష?, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె. ఇస్మాయిల్, మున్సిపల్ కౌన్సిలర్లు బుస్శెట్టి నాగేశ్వరరావు ఎం సిరాజ్ భేగ్, వైసీపీ పట్టణ సెక్రటరీ బొగ్గరపు శేషయ్య, నాయకులు గుంటక చెన్నారెడ్డి, యమ్.ఉత్తమ్ కుమార్, డి.బాబి,కె సుధాకర్ పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న' కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ఎంపీపీ క్యాబిన్ నందు బుధవారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో కూడా విజయం సాధించి మరలా ముఖ్యమంత్రి కావాలని ఆలోచనతో జగనన్న మీద నమ్మకంతో ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలు ముందుకు నడవడానికి, ప్రజలను సన్నద్ధం చేయడానికి ఈ కిట్లు ఉపయో గపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మండల సచివాలయాల జేసిఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీనివాసరెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, మల్కాపురం సర్పంచ్ ఎస్కే కాలేశా వలి, శివరాంపురం వైసిపి నాయకులు నిశంకం హనుమంత రావు, మాజీ ఎంపీటీసీ వికాస్, వైసీపీ నాయకులు విష్ణు, కృష్ణ, పూర్ణ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ఎరువుల విక్రయ దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల నిల్వలను, ఎరువుల నిల్వల ఈపాస్ యంత్రాలను, రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భౌతిక ఎరువుల నిల్వలు, ఈపాస్ యంత్రాలలో చూపుతున్న నిలువలు సమానంగా ఉండేటట్లు చూడాలని ఆయన తెలిపారు. ఈ పాస్ మిషన్లలో ఏవైనా సాంకేతిక లోపాలు, ఇతర సర్వర్ లోపాలు ఉన్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖను సంప్రదించి వాటిని పనిచేసే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణదారుల యజమానులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-దొనకొండ: డా॥బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు మంగళవారం దొనకొండలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ డా॥బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించటంలో జగజ్జీవన్ రామ్ ఎంతోగానో సహాయం అందించారన్నారు. వారు ఇరువురు దళితులకు ఆరాధ్యులని, వారి బాటలో నడుస్తూ ఐక్యతతో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో కొంగలేటి దేవానంద్, వార్డు సభ్యులు బొందల రాజు, బట్టు వెంకటేశ్వర్లు, శేఖర్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : భారత మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు యాదవ్,మండల యస్.సి.సెల్ అధ్యక్షుడు డోల శేషాద్రి, తెలుగు యువత నాయకులు పందిటి హరీష్, తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మైనార్టీ సెల్ నాయకులు షేక్ గౌస్ బాషా,పట్టణ టిడిపి అధ్యక్షుడు యస్.కె ఖాజా రాంతుల్లా, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) నివాళులర్పించారు.

విశాలాంధ్ర-పామూరు : భారత మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వివేక విద్యా సంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా బుధవారం కనిగిరి పులి వెంకటరెడ్డి పార్కు వద్ద ఉన్న బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి కనిగిరి బార్ అసోసియేషన్స్ కమిటీ ప్రెసిడెంట్ పాశం పిచ్చయ్య, సెక్రెటరీ బాల నారాయణ ఆధ్వర్యంలో విగ్రహా నికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రెజరర్ బుర్రి శ్రీనివాసులు, ఈసీ మెంబర్స్ సయ్యద్ మహమ్మద్ షాహిద్, ఎం.చంద్ర బాబులతో పాటు సి.హెచ్.సాల్మన్, బి.మో హన్, ఎన్.నాగ రాజు, ఎం.విద్యా యాదవ్,మరియు న్యాయవాద గుమస్తా సంఘం నాయకులు సయ్యద్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా కనిగిరిలోని పులి వెంకట్‌రెడ్డి పార్క్ వద్ద ఉన్న విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి, సిపిఐ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏనుబరి రవీంద్ర బాబు, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ యాసీన్, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, ఏఐటీయుసి నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఎస్‌టియు నాయకులు మల్లికార్జున, కిరణ్, కోటయ్య, పసుపులేటి శీను పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాళ్లూరు : అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక న్యాయ పరిరక్షకులు, బాబు జగజీవన్ రామ్ అని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకట్‌రెడ్డిలు అన్నారు. తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్వాతంత్ర సమరయోధులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు బాబు జగజీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జడ్పిటిసి మారం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధునిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, ప్రజాస్వామ్య వాదిగా, అణగారిన వర్గాలను ఆదుకున్న ఆశాజ్యోతిగా బాబు జగజీవన్ రామ్ భారతదేశ చరిత్రలో నిలిచి ఉంటారని వారు అన్నారు. మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జు నరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ జి సుబ్బయ్య, ఈఓ ఆర్‌డి ప్రసన్న కుమార్, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీని వాసరెడ్డి, మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వికాస్, వైకాపా నాయకులు విష్ణు, కృష్ణ, పూర్ణ, ఏఈ మనోహర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : టీడీపీ, మండల టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధాన కూడలి నందు గల విగ్రహాలకు, స్థానిక అరుంధతి నగర్‌లోని విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయస్వామి టంగుటూరు మండల టీడీపీ అధ్యక్షులు కామని విజయకుమార్ టీడీపీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, టంగుటూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు కామని నాగశ్రీను, కామని వెంకట్రావు, టంగుటూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి మద్దిరాల మమత పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-పామూరు : మొట్టమొదటి ఉప ప్రధాని, సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న బాబు జగజీవన్ రామ్ పూలమాలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రగతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, వజ్రాలు సుబ్బారావు రాగిపాటి సూరిబాబు, అబిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్వతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జివన్ రావు జయంతి వేడుకలు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని సచివాలయ పరిధిలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను మరవలేదని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వతంత్రం వచ్చేంతవరకు గాంధీతో కలిసి పోరాడిన గొప్ప ఆదర్శం వ్యక్తి డాక్టర్ బాబు జగజీవన్ రావ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో తాతపూడి నాని పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీమకుర్తి : మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలను చీమకుర్తిలో ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న జగజ్జీవన్ రావు విగ్రహానికి దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన ఆయన అంటరాని వారికి సమానత్వం కోసం పోరాడారని దేశానికి సుదీర్ఘమైన సేవలనందించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు సోమా శేషాద్రి, భీమన వెంకటరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు సోమా యానాదిశెట్టి, ఏకలవ్య సొసైటీ అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, గోపురపు పూర్ణచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన మండల గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లుతో కలిసి ఇంటింటా తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. 14 రోజులపాటు క్షేత్రస్థాయిలో నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొనాలని, అర్హులై సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి ప్రయోజనాలు చేకూర్చే విధముగా కృషి చేయాలన్నారు. సందర్భంగా కన్వీనర్లకు ప్రచార సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జడ్పిటీసి చప్పిడి సుబ్బయ్య, వైఎస్ ఎంపీపీ గంధం యేసు రత్నం, మార్కు, విజయభాస్కర్‌రెడ్డి, షేక్ ఖాదర్ భాష పాల్గొన్నారు.

ఆర్టీసీ పాసులు తీసుకోవాలి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలములో ఉన్న దివ్యాంగుల అందరూ ఆర్టీసీ బస్సు పాసులు తీసుకోవాలని కురిచేడు మండల దివ్యాంగుల అధ్యక్షులు శంకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శుక్రవారం కురిచేడు సచివాలయమునకు ఉదయం 10 గంటలకు వస్తారని సదరన్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు రేషన్ కార్డుతో వచ్చి ఆర్టిసి పాసులు పొందాలని తెలిపారు.

సీపీఐ పోరుబాటను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : సీపీఐ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జివి గురునాథం పిలుపునిచ్చారు. బుధవారం త్రిపురాతకంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురునాథం మాట్లాడుతూ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యం చేయడానికి సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపునిచ్చారు. అందులో భాగంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి సీపీఐ పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు నయీం బెగ్, విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర తడదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో వైయస్ఆర్ సిపి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షతన విర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ అవయవాలు మెజర్మెంట్ క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళ సాధికారతే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీలో ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : మహిళ సాధికారతే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎస్సీ బీసీ కాలనీలో గల డ్వాక్రా బజారులో వైయస్సార్ ఆసరా మూడో విడత సంబరాల కార్యక్రమం డిఆర్డిఏ వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి నాగార్జున్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 98 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేనని అన్నారు. పొదుపు సంఘాల మహిళల ఆర్థిక రుణ భారాన్ని 2019 ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధంగా నాలుగు విడతల్లో వారికి నగదును అందజేసే కార్యక్రమాన్ని రెండు విడుదల పూర్తి చేసి మూడో విడత నగదును ఇప్పుడు వారి ఖాతాలో నగదు జమ చేస్తున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను వారి గ్రామాలలోనే ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముందుగా పొదుపు సంఘాల మహిళలు కొనుగోలు చేసిన ఏడు పొట్టేళ్ల యూనిట్లను ప్రారంభించారు. పీఎం ఎఫ్ఎంఈ ద్వారా కెనరా బ్యాంక్ సౌజన్యంతో సంఘాల మహిళలు ఏర్పాటు చేసుకున్న మూడు యూనిట్లు మూడు లక్షల పదిహేను వేల రూపాయలు విలువగల పిండి, కారం, రవ్వ తయారీ మిషన్లను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే వివోఏలకు శాలువాలు కప్పి అభినందించి చీరలను బహుమతిగా అందజేశారు. ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచి రెడ్డి, జెడ్పిటీసి నారు బాపన్ రెడ్డి, ఎంపీడీవో నరసింహులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు చుట్ల జయమ్మ పాల్గొన్నారు.

9న జీ తెలుగు సూపర్ క్వీన్ -2 ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఒంగోలు :

జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించు కున్న పదిమంది నటీమణులతో ప్రముఖ టెలివిజన్ ఛానల్ జీ తెలుగు 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంత మైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి ఈనెల తొమ్మిదో తేదీన ప్రారంభిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. అని, ఏప్రిల్ 9న మధ్యాహ్నం 12 గంటలకు ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుందన్నారు. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, జీ తెలుగులో చానల్లో ప్రసారం కానుందని చెప్పారు. ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతో పాటు తన డ్యాన్స్‌తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీ పడనున్నారని వివరించారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 115వ జయంతి వేడుకలను మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ బాబు జగజ్జీవన్ రామ్ నగర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్దె శేషయ్య (ఉపాధ్యా యులు), 5వ వార్డు నంబర్ అత్తంటి కోటేశ్వరరావు లు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శేషయ్య మాస్టర్ మాట్లాడుతూ దేశానికి, ముఖ్యంగా దళిత జాతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. అలాగే ఈ తరం యువకులు కూడా సెల్ ఫోన్‌లకు బానిస కాకుండా బాగా చదువుకోవాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ముందుండి విడిపించిన యువతకు పెద్దలకు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కత్తి రామ్ జోగి, అత్తంటి కోటేశ్వరరావు, కొలకలూరి మునలయ్య, తమ్ములూరి వేంకట్ (చిట్టి మాస్టర్) కొలకలూరి సురేష్, కొలకలూరి రవిచంద్ర, అత్తంటి అశోక్, కొలకలూరి అబ్రహం, కత్తి నాగార్జున, బత్తిన వంశీకృష్ణ, గద్దె అశోక్, వేల్పూరి లక్ష్మణ్, కొలకలూరి శ్యామ్ పాల్గొన్నారు.

సాహితీ బ్రహ్మోత్సవాలకు డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఆహ్వానం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఈ నెల 9,10 వ తేదీలలో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. ఈ సాహితీ బ్రహ్మోత్సవాలను 48 గంటలపాటు నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదు చేసుకునేందుకు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. డాక్టర్ మొర్రి పిచ్చయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండపల్లెలో పనిచేస్తూ ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా సమాజంలోని ఎన్నో విషయాలపై పరిశోధన పత్రాలను సమర్పించారు. తనకు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు పాల్గొనడానికి అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళా వేదిక నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డికి అంతర్జాతీయ శాంతి అవార్డ్

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో కడప జిల్లా బద్వేలు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ ఐఏహెచ్‌వి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ 8 లక్షల పైగా విలువ చేసేటివి ఎంఎల్ఏ అన్నావెంకట రాంబాబు చేతులమీదుగా అందించారు. బద్వేల్, గిద్దలూరు తాలూకాల్లో ఉండే పత్రిక విలేకరులు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి కరోనా సమయంలో ఇమ్యూనిటీ పెరగడానికి దాదాపు 80,000 పైగా బ్యాక్ టు ద రూట్స్ వీరవల్లి సుధాకర్ ఆర్థిక సహకారంతో ఆయుర్వేద మాత్రలు పంపిణీ చేయడం జరిగింది ఐఏహెచ్‌వి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆర్థిక సాయంతో బద్వేలు గిద్దలూరు తాలూకాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్95, 800 మాస్కులు అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నవచేతనా శిబిరాలు యోగా నిర్వహించారు. యువతకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ, దాతల సహకారంతో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోడానికి పుస్తకాలు మరియు విద్యా సామగ్రి అందజేయడం అభాగ్యులకు బోజనాలు బట్టలు అందించడం వంటి సేవ చేయడం, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, అభాగ్యులకు మెడికల్ ట్రీట్మెంట్ చేయించడం, ఆపరేషన్ చేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కడప జిల్లా పొద్దుటూరు కు చెందిన మనం ఫౌండేషన్ వారు ఆన్లైన్ ద్వారా నెల్సన్ మండేలా అంతర్జాతీయ శాంతి అవార్డ్ 2023కు ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కె చక్రవర్తికి బియస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు పొందినందులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడవాలని గిద్దలూరు, బద్వేల్ తాలూకా ప్రజలు ఆశీర్వదించారు.

రామతీర్థం ఆలయంలో వైసీపీ నేతల పూజలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం నందు మోక్ష రామలింగేశ్వరస్వామి దేవస్థానం, గంగమ్మ జాతర తిరుణాళ్ల సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి దంపతులు పూజలు నిర్వహించడం జరిగింది. వీరికి ఆలయ పూజరులు ప్రత్యేక స్వాగతం పలికారు. మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు, గంగమ్మ తల్లి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతల పాడు ఎమ్మెల్యే టి.జె ఆర్ సుధాకర్ బాబు, ఒంగోలు కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాత, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మారం వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కొంగలవీడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అంకాల పరమేశ్వరి దేవి అమ్మవారి తిరుణాళ్ళ సందర్భంగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు.

ఆదర్శనీయుడు జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-జరుగుమల్లి : బాబు జగజీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా బుధవారం జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల బాలకోటయ్య మాట్లాడుతూ ఆయన దళిత కులములో పుట్టి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని చదువుకొని అంచలం చెలుగా ఎదిగి 27 సంవత్సరాల వయసులోనే ఎంపీగా పోటీ చేసి గెలిచి 50 సంవత్సరాలు పాటు తిరుగులేని నాయకుడిగా ఏదిగారని ఆయన పేర్కొన్నారు. ఆయన యొక్క రాజకీయ జీవితం 30 సంవత్సరాల పాటు కార్మిక శాఖ మంత్రిగా విద్యాశాఖ మంత్రిగా అనేక మంత్రులుగా పదవులు అనుభవించినటువంటి మహానుభావుడని ఆయన యొక్క జయంతి వేడుకలు అన్ని చోట్ల జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇత్తడి ఇజ్రాయిల్ ప్రవీణ్ కుమార్, విమలమ్మ, మణెమ్మ,ఎస్తేర్ రాణి, అనిత పాల్గొన్నారు.